విశాలాంధ్ర
విజయనగరం
పేజ నెం. 8
గురువారం 6, నవంబర్ 2025

మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ విద్యార్థికి గోల్డ్ మెడల్

విశాలాంధ్ర - దత్తిరాజేరు : మండల పరిధిలో గల కోరపు కొత్తవలస వద్దనున్న మహాత్మా జ్యోతిభాపూలే బి.సి.గురుకుల పాఠశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరం. 10వ తరగతి చదువుతున్న విద్యార్థి, కొసిరెడ్డి అరవింద్ రాష్ట్ర స్థాయి వాలిబాల్ క్రీడా పోటీలలో అండర్ 17 కేటగిరిలో జిల్లా తరుపున పాల్గొని గోల్డ్ మెడల్‌తో పాటు జిల్లాకు ప్రతిభ కనభర్చారణి ప్రిన్సిపాల్ బి.సీతారాం బుధవారం విలేకరులకు తెలియ జేసారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు సిబ్బంది సత్కరించి అభినందించారు.

రెవిన్యూ సేవల కోసం అందిన వినతులు పెండింగ్ ఉంటే సహించేది లేదు

- రీ సర్వేలో తప్పులు లేకుండా చూడాలి
- ప్రైవేటు దేవాలయాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి
- రెవిన్యూ అధికారుల సమావేశంలో స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర - విజయనగరం : రెవిన్యూ సేవల కోసం అందిన దరఖాస్తులను గడువు లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఇళ్ళ స్థలాలు, ఓ.బి.సి సర్టిఫికేట్, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్స్, మ్యుటేషన్ తదితర సేవల కోసం అందిన దరఖాస్తులు నిర్దేశిత గడువు దాటకుండా పరిష్కారం కావాలన్నారు. రెవిన్యూ అధికారులకు ఇది బేసిక్ విధి యని, దీనిని నిర్లక్ష్యం చేయకూడదని హితవు పలికారు. ఆర్.డి.ఓ లు డైలీ దీనిపై తహసిల్దార్లతో సమీక్షించాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో సమీక్షించారు. మీ సేవ ఆన్లైన్ సర్వీసెస్, రీ సర్వే, ధాన్యం సేకరణ, రెవిన్యూ కలెక్షన్స్, హౌసింగ్, ఐ.వి.ఆర్.ఎస్ ఫీడ్ బ్యాక్, పిజిఆర్ఎస్ , క్షేత్ర స్థాయి సందర్శనలు, ప్రభుత్వ భూముల అసైన్మెంట్, వేబ్లాండ్ మ్యుటేషన్స్, ఈ పంట, రైస్ కార్డ్స్, దేవాదాయ భూములు, తదితర అంశాల పై సమీక్షించారు. మండల వారీగా పెండింగ్ ఉన్న వినతుల పై ఆరా తీసారు. ఎందుకు గడువు దాటి ఉంటున్నాయని కారణాలను అడిగారు. ఇక పై డివిజన్ స్థాయి లోనే సమీక్షించడం జరుగుతుందని, పెండింగ్ ఉన్న వినతుల పై బ్రేక్ అప్ కావాలని, మండల వారీగా ఎన్ని అందాయి, ఎన్ని పరిష్కారం అయ్యాయి, పెండింగ్ ఉన్నవాటికి కారణాలు సవివరంగా తెలియజేయవలసి ఉంటుందన్నారు. రీ సర్వేలో తప్పులు లేకుండా చేయాలనీ, క్షేత్ర స్థాయికి వెళ్లి ఆర్.డి.ఓలు కూడా పరిశీలించాలని తెలిపారు. తహసిల్దార్లు రీ సర్వేలో జాగ్రత్త వహించాలని, లేదంటే అనేక గొడవలకు తావిచ్చిన వారవుతారని అన్నారు. ప్రైవేటు దేవాలయాల్లో రోజులో కనీసం వెయ్యిమంది భక్తులు హాజరయ్యే దేవాలయాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలనీ, దేవాదాయ శాఖ, రెవిన్యూ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జే.సి సేదు మాధవన్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ సక్రమంగా జరిగేల ఆర్.డి.ఓ లు, తహసిల్దార్లు జాగ్రత్త వహించాలని తెలిపారు. జిల్లా స్థాయి లో సిక్మా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, మండల స్థాయి, గ్రామా స్థాయి లో కూడా వెంటనే జరపాలని తెలిపారు. ఈ సమావేశం లో జే.సి సేదు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, ఆర్.డి.ఓలు, కీర్తి, రాం మోహన్, సత్య వాణి , డిప్యూటీ కలెక్టర్లు, హౌసింగ్ పి.డి. మురళీ, జిల్లా వ్యవసాయాధికారి తారక రామా రావు, సర్వే ఏ.డి.లు, తహసిల్దార్లు, డి.టి లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

దత్తిరాజేరు ఇంఛార్జ్ ఎంపీడీవోగా కిషోర్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - దత్తిరాజేరు : నూతన ఇంచార్జ్ ఎంపీడీవోగా కే.కిషోర్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం భోగాపురం మండ లంలో రెగ్యులర్ ఎంపీడీవోగా పని చేస్తూన్నారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన వై.వి రాజేంద్రప్రసాద్ డిస్ట్రిక్ట్ ట్రెనింగ్ సెంటర్‌కు డెప్యూటేషన్ పై వెళ్లారు.

సేవలకు గుర్తింపుగా నేషనల్ గ్లోరి అవార్డ్



విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవాసంస్థ కారుణ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ జెసి రాజు ఫౌండేషన్ ద్వారా గత 23 సంవత్స రాలుగా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా విశాఖపట్నానికి చెందిన కమ్యూనిటీ డెవలప్ మెంట్ సొసైటీ సంస్థ నేషనల్ గ్లోరి అవార్డ్ 2025 కు ఎంపిక చేసింది. ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను సిడిసి సంస్థ పంపించినట్లు జేసీ రాజు బుధవారం తెలియ చేశారు. ఈ అవార్డ్ ను ప్రముఖుల చేతుల మీదుగా ఈ నెల 9 వ తేదీ సాయంత్రం 4 గంటలకు శ్రీ సాయి ప్రియ బీచ్ రిసార్ట్స్, ఋషికొండ, విశాఖపట్నంలో ప్రదానం చేయనున్నట్లు సిడిసి సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ అన్నపూర్ణ తెలియచేసినట్లు ఆయన తెలియచేసారు.

రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర - లక్కవరపు కోట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సామాజికవర్గాలకు కార్పొరేషన్ ద్వారా కల్పించే రాయితీ రుణాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయ ప్రాంగణంలో ప్రధాన మంత్రి స్వయం ఉపాధి జనరేషన్ స్కీమ్‌లో భాగంగా మంజూరైన వేపాడ మండలం చిన్న గుడిపాల గ్రామానికి చెందిన లండ ముసలి నాయుడు, చామలపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్, కొండ గంగుపూడి గ్రామానికి చెందిన కొట్టాను రమణ ముగ్గురు లబ్ధిదారులకు రాయితీతో కూడిన 3.15 వేల రూపాయలు విలువగల ఆటోలను లబ్ధిదారులకు తన చేతుల మీదుగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ పథకాలలో భాగంగా ప్రజలకు రాయితీపై రుణాలు అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కి ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేపాడ మండల వెలుగు ఏపీఎం సూర్యానారాయణ, ప్రధాన కార్యదర్శి రమణమూర్తి, పిఏసిఎస్ డైరెక్టర్ నాయుడు, పాతల వెంకటరమణ, గ్యామి అప్పలనాయుడు, డి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారాన్ని సకాలంలో అందించాలి

జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్

విజయనగరం - కంటోన్మెంట్ : గర్భిణులు, బాలింతలకు పోషకాహారాన్ని సకాలంలో అందించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ ఆదేశించారు. జిల్లా స్థాయి ఎస్ఎన్‌పి (సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం) సమావేశం జెసి ఛాంబర్‌లో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్, కమిటీ చైర్మన్ జెసి మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా సరుకులను అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పౌర సరఫరాల సంస్థ ద్వారా అందిస్తున్న బియ్యం, పప్పు, నూనె సరఫరాలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని, నాణ్యమైన సరుకులనే సరఫరా చేయాలని ఆదేశించారు. జిల్లాలో 2,499 అంగన్వాడీ కేంద్రాలలో బాల సంజీవని పథకం లబ్ధిదారులకు సకాలంలో సరుకులు అందేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విమల రాణి, సివిల్ సప్లయిస్ డిఎం బొడ్డేపల్లి శాంతి, పిఓఎన్‌సిడి సుబ్రమణ్యం, సిడిపిఓలు, సరుకుల సరఫరాదారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా పరిషత్ విద్యార్థులు

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రమైన వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల పి.డి దుల్ల ప్రసాద్ రావు తెలిపారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయిలో జరిగిన బాస్కెట్బాల్ అండర్ - 17 విభాగంలో ఎస్.అభిషేక్,బి. గౌతమ్,ఏ.శ్యామల,రాష్ట్రస్థాయి పోటీలకుఎంపికయ్యారన్నారు.అలాగే స్విమ్మింగ్ లో అండర్ -17 విభాగంలో కే.సందీప్ అలాగే అండర్ -14 విభాగంలో ఎస్ సుశాంత్ కుమార్ లు ఎంపిక అయ్యారని వీరు త్వరలో రాష్ట్రాల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారని అన్నారు.అలాగే జామిలో జరిగిన డివిజన్ లేవెల్ కోకో పోటీలలో పాఠశాల నుండి అండర్ - 17 విభాగంలో కె. నీలిమ, ఏ.మనోజులు ఎంపిక అవ్వడం జరిగిందన్నారు. విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రధానో పాధ్యాయులురాలు శ్రీవల్లి, పాఠశాల సిబ్బంది అభినందించారు.

రైతు సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయండి

ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్

విశాలాంధ్ర - వేపాడ : పేద రైతుల నుంచి బలవంతపు భూసేకణ ఆపాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కేబినెట్ సమావేశంలో పేదల భూమి ఎవరికి ఎంత ఇవ్వాలనే నిర్ణయాలు చేస్తున్నారు తప్ప, భూమి కాల్పోయి రైతులను ఎలా ఆదుకోవాలో అనే నిర్ణయాలు గాలికి వదిలేసారని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ అన్నారు. మండలంలోని ఎస్. కోట సీతారాంపురంలో మహాసభల జయప్రదం కోసం రైతులను కలసి ఆయన మాట్లాడారు ఈ నెల 9న ఎస్.కోటలో రైతు సంఘం జిల్లా మహాసభ జరుగుతుందని, ఈ మహా సభలో భూదోపిడీకి వ్యతిరేకంగా చర్చించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో విజయ నగరం జిల్లాలోని కొత్తవలస, లక్కవరపుకోట, వేపాడ, శృంగవరపుకోట, జామి, గంట్యాడ, బొండపల్లి మండలాల్లో పేద చిన్న రైతుల వద్ద భూమి మిగలదన్నారు. ఇప్పటికే ఈ మండలాల్లో ఐఓసీ పైప్ లైన్, హెచ్పిసిఎల్, పైపు లైన్, గ్రీన్ ఫీల్డ్ హైవే, పోలవరం ఎడమ కాలువ, పెందుర్తి - బొడ్డవర రోడ్డు రైల్వే లైన్‌లు, జిందాల్, ఆధాని ఇలా అందరికి భూమి దార పోస్తున్నారని కానీ భూమి కోల్పోయిన రైతులు కూలీలుగామారుతున్నారన్నారు. పై విషయాలన్నీ మహా సభలో చర్చ జరుగుతుందన్నారు. కావున జిల్లాలోని రైతులు అందరు శృంగవరపుకోటలో జరుగు మహాసభను విజయవంతం చేయాలని జగన్ పిలుపునిచ్చారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక దాడులు

విశాలాంధ్ర - భోగాపురం : భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఉదయం సుమారు 12 గంటల ప్రాంతంలో ఏసీబీ బృందం అనూహ్యంగా కార్యాలయానికి చేరుకొని అప్పటికే అక్కడ పని చేస్తున్న సిబ్బంది, రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారిని బయటకు వెళ్లకుండా నిరోధించారు. తదుపరి, ఏసీబీ అధికారులు కార్యాలయంలోని రిజిస్టర్ పుస్తకాలు, కంప్యూటర్ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫైల్స్‌ను విపులంగా పరిశీలించారు. కొంతమంది సిబ్బందిని పక్కకు తీసుకుని ప్రశ్నించినట్లు సమాచారం. స్థానిక సమాచారం ప్రకారం, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అవినీతి జరుగుతోందన్న ఫిర్యాదులు ఏసీబీ దృష్టికి రావడంతో ఈ దాడులు జరిగాయని తెలిసింది. ఉదయం ప్రారంభమైన ఈ తనిఖీలు సాయంత్రం 6 గంటల వరకు కొనసాగాయి. అయితే ఏవైనా నిర్దిష్ట సాక్ష్యాలు లభించాయా? అన్న వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

అండర్ 19 జిల్లా స్థాయి బేస్ బాల్ పోటీల్లో బాడంగి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - బాడంగి : బొబ్బిలి మండలం పారాది జడ్పీ పాఠశాలలో మంగళవారం జరిగిన అండర్ 19 జిల్లా స్థాయి బేస్ బాల్ క్రీడలో బాడంగి పాఠశాలకు చెందిన పువ్వల లవకుమార్, కండి రమ్య, ఎం.ప్రసన్న సత్తా చాటరని హెచ్‌ఎం దత్తి సత్య నారాయణ తెలిపారు. ఈ నెల 7నుండి 9వ తెదీవరకు అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు మన జిల్లా తరపున రాష్ట్ర స్థాయి పోటీలలో ఆడనున్న రాని తెలిపారు విద్యార్థులను వీరికి శిక్షణను అందించిన పిడిలు రాము, రత్నాకర్, లోకేష్ లను ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, నాయకులు, అధికారులు అభినందించారు.

మాజీ ఎమ్మెల్యే శంబంగి ఆధ్వర్యంలో వైసీపీలో చేరిన 100 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - బొబ్బిలి : రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా పార్టీ లో చేరిన ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు పిలుపునిచ్చారు . బొబ్బిలి మండలం కొమటిపల్లి గ్రామానికి చెందిన సుమారు 100 కుటుంబాలు మాజీ డిసిసిబి డైరెక్టర్ గొట్టాపు సూర్యనారాయణ మాజీ సర్పంచ్ గొట్టాపు అప్పారావు మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు వంగపండు శ్రీరాములు నాయుడు ఆధ్వర్యంలో బొబ్బిలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి విచ్చేసి బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గారి సమక్షంలో టిడిపి వీడి వైఎస్ఆర్సిపి లో చేరారు.వారికి మాజీ ఎమ్మెల్యే శంబంగి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వ్యక్తులు మాట్లాడుతూ అధికార పార్టీ టిడిపిలో గ్రామ అభివృద్ధి కానరాకపోవడంతో నాయకుల తీరుపై విసిగిత్తి పోయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. పార్టీలో చేరిన వెలమల శంకర్రావు, మాజీ పార్టీ ప్రెసిడెంట్, వెలమల ప్రకాష్ రావు,ముడిదాపు తిరుపతిరావు, గొట్టాపు త్రినాధరావు, మంతెన ధనంజయ, జెమదాల వెంకటరమణ జక్కు తవిటి నాయుడు, సూది కొండ వేమన, వద్దీ సునీలు, బొచ్చ జుజ్జులు, వెలమల అప్పలనాయుడు,వెలమల దాలినాయుడు,బోను త్రినాధ,పూడి గంగు నాయుడు మాజీ ఎంపీటీసీ,అట్టాడ రాములు మాజీ నీటి సంఘం చైర్మన్ తదితరులకు మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ జిల్లా కన్వీనర్ శంబంగి వేణు గోపాల నాయుడు, బొద్దల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్వాలతోరణం

విశాలాంధ్ర - గుర్ల : గుర్లలో కొలువై ఉన్న శ్రీ ఉమా సహిత కోటేశ్వర స్వామి ఆలయంలో జ్వాలతోరణం కార్యక్రమం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ అర్చకులు ఆరవెల్లి సురేష్ శర్మ ఆధ్వర్యంలో జ్వాల తోరణం కార్యక్రమం వైభవంగా జరిపించారు. ముందుగా శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను గ్రామ పెద్దలు, శివ స్వామిలు, అయ్యప్ప స్వామి భక్తులతో కలిసి గుర్ల గ్రామంలో శివ నామస్మరణతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం జ్వాల తోరణం నిర్వహించి ప్రత్యేక పూజలు చేసారు. శివ గురుస్వామి నెరడబిల్లి ఈశ్వరరావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్ : మండలంలో పెదకండేపల్లి, కిల్తంపాలెం, బొడ్డవర, ముసిడిపల్లి, గ్రామపంచాయతీల లో జరిగిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు నియోజకవర్గం ఇంచార్జి కడుబండి శ్రీనివాసరావు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్య, వైద్యం అందించాలనే లక్ష్యంతో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణకు ప్రయత్నాలను వైయస్‌ఆర్‌సీపీ బలంగా వ్యతిరేకిస్తోంది అని ఈ కార్యక్రమములో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు గ్రామ గ్రామానికి వెళ్ళి సంతకాలు సేకరణ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు మోపాడ కుమార్, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, పార్టీ సీనియర్ నాయకులు వాకాడ రాంబాబు, పోతానాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకట్రావు, పోలమరశెట్టి రామకృష్ణ, సీతంపేట అప్పలసత్యం, చిన్నా మాస్టారు, రవి,రంభ రమణ, సూర్యనారాయణ, సుంకరి భార్గవ్, దొర, సీతమనాయుడు, శ్రీరాములు,బొడ్డవరా దేముడు, ఆర్తి బాబురావు, బి.రామకృష్ణ,నగేష్, సింహాచలం,ముసిడిపల్లి కనకం, వర్రీ సత్యారావు, బుధరయ్య, నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పాలం పిలుస్తోంది కార్యక్రమం

విశాలాంధ్ర - గజపతినగరం : మండలంలోని కాలం రాజుపేట, సీతారాంపురం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం రైతులకు గ్రామాల్లో వరి చేలులో కాటుక తెగులు, సుడి దోమ ఆశించి ఉన్నందున తగిన సూచనలు చేశారు. కాటుక తెగులు, మౌని పండు తెగులకు నివారణగా తగు మందులను పూర్తిస్థాయిలో పిచికారి చేస్తే తెగులు నివారణ జరుగుతుందని అంతే కాకుండా మెమో అన్ని గింజలు నిండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : రాష్ట్ర రహా దారుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఈ నెల 9 న విజయవాడలో ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు కెల్ల అప్పలనాయుడు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతూ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగరం శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజులకు ఆహ్వాన పత్రాలను అందజేసినట్లు అప్పలనాయుడు చెప్పారు.

పి.ఎం.ఈ.జి.పి స్కీమ్ నిరుద్యోగ యువతకు వరం

ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి

విశాలాంధ్ర - వేపాడ : ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ స్కీం నిరుద్యోగ యువతకు ఒక వరమని శృంగవరప కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు. (పి.ఎం.ఈ.జి.పి) స్కీంలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మూడు ఆటోలను లబ్ధిదారులకు బుధవారం అంద జేశారు. మండలంలోని చిన గుడిపాల గ్రామానికి చెందిన లండ ముసలి నాయుడు, చామలాపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్, కొండగంగుపూడి గ్రామానికి చెందిన కొట్టాన రమణలకు తలో రూ.3.15 లక్షల విలువ గల ఆటోలు, అందులో రూ.1.05 లక్షల సబ్సిడీతో, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలను అందిస్తూ నిరుద్యోగ యువతకు ఆత్మనిర్భరత దిశగా ప్రోత్సహిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, నిరుద్యోగ యువత అభ్యున్నతికి కృషి చేస్తున్న గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లా మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ లకు ఎమ్మెల్యే లలిత కుమారి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం డి.సూర్యనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, పీఏసీఎస్ డైరెక్టర్ గుంటపల్లి దేముడు నాయుడు,మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ,క్లస్టర్ ఇంచార్జ్ జామి అప్పలనాయుడు, సీనియర్ నాయకులు దుల్ల వెంకటరావు,మాజీ సర్పంచ్ చల్లా వెంకటరావు, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు అనకాపల్లి చెల్లయ్య, పెదగాడ రాజు, గ్రామస్థులు,కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల ఆరవ తేదీ గురువారం నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సిఇఓ బి.వి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్న10న నిర్వహించవలసి ఉన్న సర్వసభ్య సమావేశం మొంథా తుఫాను కారణంగా ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేయ డంతో పాటు ప్రకృతి విపత్తు పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండవలసిన అవసరం ఉన్నందున జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు సర్వ సభ్య సమావేశాన్ని వాయిదా వేయాలని లిఖిత పూర్వకంగా కోరిన నేపథ్యంలో, జిల్లా పరిషత్ అధ్యక్షులు నిబంధనల ప్రకారం సదరు సమావేశాన్ని వాయిదా వేయడమైనదని, ఈ నేపథ్యంలో జిల్లా పరిషత్ అధ్యక్షులు వారి ఆదేశాల మేరకు 6వ తేదీ న ఉదయం 11.00 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ సమావేశ భవ నంలో జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించబడునని ఆయన వివరించారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - బొబ్బిలి : స్థానిక గ్రోత్ సెంటర్లో బెర్రి ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని యాజమాన్య ప్రతినిధులు అగర్వాల్, నీరాజ్ కుమార్ ప్రారంభించారు. బొబ్బిలిలో రక్త నిల్వలు పెంచేందుకు రక్తదాన శిబిరం నిర్వహించి ఉద్యోగులు, కార్మికులు రక్తదానం చేశారు. రక్తదాన శిబిరంలో 65మంది ఉద్యోగులు, కార్మికులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్ మేనేజర్ రాజు, యాజమాన్య ప్రతినిధులు రవీంద్ర సింగ్, త్రిపాటి, తదితరులు పాల్గొన్నారు.

స్టేషనుకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి

జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లాలో వివిధ పోలీసు స్టేషనుల్లో రిసెప్షన్ కానిస్టేబుళ్ళుగా విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్ళు,సంబంధిత పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ జూమ్ కాన్ఫరెన్సు నిర్వహించి, పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులు/ ఫిర్యాదుదారులతో వ్యవహరించాల్సి తీరు గురించి దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులు/ ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారు ఏ కారణంతో పోలీసు స్టేషనుకు వచ్చింది తెలుసుకొని, వారి ఫిర్యాదులు, చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలన్నారు. సమస్యలను విన్నవించేందుకు వచ్చే ఫిర్యాదుదారులు/ బాధితులను ముందుగా కూర్చో బెట్టి, వారికి మంచి నీరు అందించి, వారి ఫిర్యాదులను స్వీకరించాలన్నారు. బాధితులు ఫిర్యాదులను వ్రాయలేని స్థితిలో ఉంటే వారి ఫిర్యాదును పోలీసులే వ్రాసే విధంగా చొరవ చూపాలన్నారు. ఫిర్యాదుదారులను పదే పదే పోలీసుస్టేషనులకు త్రిప్పకుండా, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చొరవ చూపాలన్నారు. ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదు అంశాల తీవ్రతను అర్థం చేసుకొని, వెంటనే స్పందించాలని, తదుపరి చర్యలు చేపట్టే విధంగా రిసెప్షన్ కానిస్టేబుళ్ళు వ్యవహరించాలన్నారు. ఫిర్యాదు తీసుకున్న తరువాత ఫిర్యాదు అంశాలను రిసెప్షన్ రిజిస్టరులో నమోదు చేసి, ఫిర్యాదుదారుడికి రశీదును ఇవ్వాలన్నారు. అనంతరం, విషయాన్ని స్టేషను హౌస్ ఆఫీసరు దృష్టికి తీసుకొని వెళ్ళి, చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. గొడవల కారణంగా బాధితులు ఎవరైనా తిరిగి ఇంటికి వెళ్ళలేని స్థితిలో ఉంటే వారిని శక్తి సాధన స్వధార హెరీం, వన్ స్టార్ సెంటరులలో ఆశ్రయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదు దారుడు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన వెంటనే ఎఫ్.ఐ.ఆర్. కాపీని ఫిర్యాదు దారుడికి తప్పకుండా ఇవ్వాలన్నారు. అదే విధంగా మహిళలకు రక్షణ పొందేందుకు నిర్దేశించబడిన ఫోను నంబర్లు, స్వధార హెరీమ్స్, వన్ స్టాప్ సెంటర్, న్యాయ సహాయం అందించే న్యాయవాదులు, ఎన్.జి.ఓ.లు, సైక్రియాటిస్టులు, కౌన్సిలర్స్ వివరాలను వుమన్ హెల్ప్ డెస్క్ నందు అందుబాటులో ఉంచాలని, వారి సేవలు అవసరమైన బాధితులకు ఫోను నంబర్లు ఇచ్చి, సహాయపడాలని అధికారులను, రిసెప్షన్ కానిస్టేబుళ్ళను జిల్లా ఎస్పీ ఎ.అర్.దామోదర్ ఆదేశించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, వివిధ పోలీసు స్టేషన్లుకు చెందిన పలువురు సిఐలు, ఎస్ఐలు, రిసెప్షన్ కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సేవా సంఘం సమావేశం

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : జిల్లా గ్రంథాలయ సేవా సంఘం సమావేశం బుధవారం సంఘ కార్యాలయమైన జ్ఞానాంబ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా నవంబర్ 14 నుండి 20 వరకు జరుగనున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు సంభందించిన కార్యాచరణ పై చర్చించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షులు నాలుగెస్సులరాజు మాట్లాడుతూ ప్రతీ యేటా మాదిరిగానే జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు వివిధ కార్యక్రమాలతో షెడ్యూల్ తయారుచేయడం జరుగుతుందని, త్వరలోనే సంభంధిత కరపత్రాలను మీడియాకు రిలీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రంథాలయాల ఆవశ్యకత తెలియజేసేలా వారం రోజులపాటు జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. కార్యక్రమం లో వ్యవస్థాపకులు అబ్దుల్ రవుఫ్, అధ్యక్షులు కొత్తలి ఎర్నాయుడు, ఉపాధ్యక్షులు కె. దయానంద్, ప్రధాన కార్యదర్శి రత్నాల బాలకృష్ణ, పట్టణ కన్వీనర్ త్యాడా ప్రసాద్ పట్నాయక్, గమ్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు వేమలి చైతన్య, చిరంజీవి రావు, జనార్దన్ రావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆదరణ పథకం - 3 పై సమీక్ష సమావేశం



విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : బీసీ భవన్‌లో జరిగిన ఆదరణ పథకం - 3 పై సమీక్ష సమావేశంలో బీసీ మంత్రి సబితా అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు మద్దతుగా సెలూన్ షాపులకు ఆధునిక పరికరాలు, బ్యాండ్ సామాన్లు అందించాల్సిందిగా ప్రతిపాదనలపై చర్చ జరిగింది. అంతే కాకుండా, ప్రతి యూనిట్‌కు తగిన యూనిట్ కాస్ట్ నిర్ధారించాల్సిందిగా మంత్రి సబితా గారు సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ ప్రతినిధులు ఆదరణ పథకం ద్వారా చిన్న వృత్తిదారుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు.

వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న డీసీఎంఎస్ చైర్మన్ గొంప క్రిష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: కొట్టాం గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్న ఉమ్మడివిజయనగరం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గొంప క్రిష్ణ ఆయనకు ఆలయ పురోహితులు పూర్ణకలశాలతో, వేదమంత్రోచ్చారణల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చట్టం పట్ల అవగాహన పెంపొందించాలి

డిఎస్పీ ఆర్. గోవిందరావు

విశాలాంధ్ర - భోగాపురం : పాఠశాల దశ నుంచే విద్యార్థులకు చట్టాల పట్ల అవగాహనా కలిగి ఉండాలని డీఎస్పీ ఆర్. గోవిందరావు అన్నారు. భోగాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కునా దుర్గా ప్రసాదరావు ఆధ్వర్యంలో ముక్కాం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిఎస్పీ ఆర్. గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం యువతలో సోషల్ మీడియా దుర్వినియోగం పెరుగుతోంది. చిన్న వయస్సులోనే చట్టం పట్ల అవగాహన ఉండాలి. ట్రాఫిక్ నియమాలు పాటించడం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం, మహిళలను గౌరవించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని సూచించారు.విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాలు, డ్రగ్ మెనెస్, మహిళా రక్షణ, సమాజ సేవా విలువలు, చట్టపరమైన బాధ్యతలు వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కునా దుర్గా ప్రసాదరావు మాట్లాడుతూ పోలీసు శాఖ కేవలం నేరస్తులను పట్టుకోవడమే కాదు, భవిష్యత్తు పౌరులైన విద్యార్థుల్లో చట్టపరమైన చైతన్యం పెంచడమే మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయని నళిని, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి జీవనరాణ

విశాలాంధ్ర- డెంకాడ: మండల కేంద్రంలోని డెంకాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జీవనరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రి రికార్డు లను పరిశీలించారు.సిబ్బంది హాజరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భముగా మాట్లాడుతూ పి.ఎచ్. సి ల్లో డెలివరీ లను పెంచాలని ఆదేశించారు.మాతా శిశు సంరక్షణ కార్యక్రమాల్లో శ్రద్ధ వవిహించాలని.సిబ్బంది ని ఆదేశించారు.గర్భిణీ లకు ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసి చికిత్సలు చేయాలని అన్నారు. టీకాలు కార్యక్రమల్లో వైద్య సిబ్బంది అలసత్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పి.ఎచ్.సి.కి చికత్స కోసం ఎంతమంది రోగులు వస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.డి. ఎం.ఎచ్. ఓ తో పాటు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్.. అనిల్ కుమార్.కూడా పి. ఎచ్. సి. సిబ్బంది. సీనియర్ అసిస్టెంట్. కె. దుర్గారావు. ఫార్మాషిస్ట్ అప్పలనాయుడు.స్టాఫ్ నర్సు. మీనాకుమారి. ల్యాబ్ టెక్నీషియన్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన కాలువల్లో పూడిక తీతలు ముమ్మరం

విశాలాంధ్ర విజయనగరం: నగరంలోని ప్రధాన కాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాలను విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో సిబ్బంది తొలగించి వేస్తున్నారు. జెసిబిలు, టిప్పర్లు, ట్రాక్టర్లను వినియోగించి పేరుకుపోయిన పూడికను తరలించి వేస్తున్నారు. స్థానిక గణేష్ టెంపుల్ నుండి ఉన్న ప్రధాన కాలువలో ఈ మధ్య జరుగుతున్న పండుగల నేపథ్యంలో చెత్తాచెదారాలు ఎక్కువగా పేరుకుపోయాయి. దీంతో నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ఇది గమనించిన కమిషనర్ తక్షణమే కాలువలలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. దీంతో ఉదయం నుండి సిబ్బంది చెత్తలను తరలించి వేస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ కాలువల్లో వ్యర్థాలను వేయరాదని ఎన్నిసార్లు సమాచారం ఇచ్చినా చిరు వ్యాపారస్తులు స్పందించకపోవడం విచారకరమన్నారు. ఇకపై ఎవరైతే కాలువల్లో చెత్తలు వేస్తారో వారి నుండి అపరాధ రుసములు విధిస్తామని స్పష్టం చేశారు. మన కాలువలు, మన రహదారులను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలన్న ఉద్దేశం ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. నగర క్రమబద్ధీకరణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

ఘనంగా అయ్యప్ప స్వామికి పాలాభిషేకం

విశాలాంధ్ర- రామభద్రపురం: కార్తీక్ పౌర్ణమి సందర్భంగా తారాపురం, మిర్తి వలస , కొట్టక్కి రామభద్రపురం, కొండ కెంగువ భూసాయవలస, ఇట్లా మామిడిపల్లి, సోంపురం, పాత రెగా, ఆరికతోట తదితరు గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు పాలకావిడితో ఊరేగింపుగా నడుచుకుంటూ వచ్చి మండల కేంద్రంలో ఉన్న అయ్యప్ప ఆలయానికి చేరుకుని అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆలయంలో బిక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన గురుస్వాములు కన్నె స్వాములు కత్తి స్వాములు గంట స్వాములు పాల్గొన్నారు.

సివిల్ సర్వీస్ ఉద్యోగుల జిల్లా స్థాయి క్రీడా ఎంపికలు

విజయనగరం జిల్లాలో - నవంబర్ 11 నుంచి ప్రారంభం



విశాలాంధ్ర -విజయనగరంఫోర్ట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ మరియు జిల్లా కలెక్టర్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు విజయనగరం జిల్లాలోని ప్రభుత్వ సివిల్ సర్వీస్ ఉద్యోగుల (పురుషులు, మహిళలు) కోసం జిల్లా స్థాయి క్రీడా ఎంపికలు నిర్వహించబడనున్నాయి.జిల్లా స్థాయి ఎంపికలు నవంబర్ 11 మరియు 12, 2025 తేదీలలో ఉదయం 9.00 గంటలకు ప్రారంభమవుతాయి. ఈ ఎంపికల్లో బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, ఖో-ఖో, హాకీ, కబడ్డీ, వాలీబాల్, స్విమ్మింగ్, బెస్ట్ ఫిజిక్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, టేబుల్ టెన్నిస్, యోగా, టెన్నిస్, రెస్లింగ్ వంటి క్రీడా అంశాలు ఉంటాయి.

వేదికలు:విజయనగరం (బహుళ క్రీడా మైదానాలు)ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ (స్విమ్మింగ్)విజ్జి స్టేడియం (టెన్నిస్)జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 19 నుండి 22, 2025 వరకు జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించిన వారు జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.జిల్లా సివిల్ సర్వీస్ ఉద్యోగులు తమ డిపార్ట్‌మెంట్ ఐడీ మరియు ఆధార్ కార్డుతో ఎంపిక దినాన ఉదయం 9.00 గంటలకు సంబంధిత వేదిక వద్ద హాజరు కావాలని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎస్. వెంకటేశ్వరరావు సూచించారు.మరిన్ని వివరాల కోసం సంప్రదించవచ్చును: బి. రూప్ కుమార్ - 9491767327 భార్గవి- 7799620244

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైన రావాడ ఉన్నతపాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలోని రావాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 7 నుండి 10 వరకు కడప జిల్లా రైల్వే కోడూరులో జరగనున్న 19 సంవత్సరాలు లోపు బాల బాలికలకు ఈ పోటీలు నిర్వహించబడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులుఎం.ఏ.సూర్యనారాయణ తెలిపారు. జి.వరలక్ష్మి,9వ తరగతి (సాఫ్ట్ బాల్), బి.సతీష్ కుమార్,9వ తరగతి (బేస్ బాల్),డి.హెచ్. సంధ్య 10వ తరగతి (బేస్ బాల్) ఈ ముగ్గురు విద్యార్థులు రాబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో తమ ప్రతిభను చాటబోతున్నారన్నారు. పాఠశాల విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడం తో పాటు నిరంతరం శిక్షణ ఇవ్వడం వల్ల రాష్ట్ర స్థాయిలో పోటీ చేయగల స్థాయికి విద్యార్థులు ఎదిగారని అన్నారు. క్రీడాకారులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు ఎన్.సూర్యనారాయణను అలాగే విద్యార్థులను ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు,గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనే ఆశాభావం వ్యక్తమైంది.

మైనర్ డ్రైవింగ్ ప్రోత్సహించరాదు

సిఐ సిహెచ్ సూరి నాయుడు

కవిశాలాంధ్ర-విజయనగరం టౌన్ :మైనర్ డ్రైవింగ్ ప్రోత్సహించరాదని ట్రాఫిక్ సిఐ సిహెచ్ సూరి నాయుడు అన్నారు.జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్, ఐపీఎస్ ఆదేశాలతో బుధవారం రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపుదలకోసం, విజయనగరం ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సిఐ సి హెచ్.సూరి నాయుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లో మైనర్ డ్రైవర్ల తల్లిదండ్రులకు ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సి. హెచ్.సూరి నాయుడు మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపడం చట్టపరంగా నేరమని, ప్రమాదాలకు దారితీసే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలపై పర్యవేక్షణ వహించాలని, రోడ్డు నియమాలను ఉల్లంఘించే మైనర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఎస్ఐ ఎస్. భాస్కర్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

నీట్ విద్యార్థులకు ఉచిత కోచింగ్

సమన్వయ అధికారి శ్రీమతి ఎం మాణిక్యం

విశాలాంధ్ర-విజయనగరం:నీట్ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉచిత కోచింగ్ ఇస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి కే. మాణిక్యం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, హాస్టల్స్ లో 2023బి24,2024బి25 సంవత్సరములో చదువుకున్న విద్యార్థులకు నీట్ పరీక్షకు హాజరైన వారు లాంగ్ టర్మ్ కోచింగ్ కావాలనుకునే విద్యార్థులు ఈ యొక్క సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కోచింగ్ సెంటర్ లో పూర్తిగా ఉచిత వసతి, భోజన సదుపాయాలతో అంబేద్కర్ స్టడీ సర్కిల్ విజయవాడలో ఈ కోచింగ్ ఏర్పాటు చేయడం జరిగినది. కోచింగ్ క్లాసెస్ కూడా ప్రారంభమయ్యాయి అని వివరించారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్ విజయవాడ వారిని (7569226400 శాస్త్రి గారు) సంప్రదించాలని జిల్లా సమన్వయ అధికారి ఎం. మాణిక్యం తెలిపారు.ఏవైనా సందేహాలకు7995562113 ,9951120330 , ఈ నంబర్ల కు సంప్రదించాలని తెలిపారు.

వాహనాలు యొక్క జిపిఎస్ రుసుము పునరుద్ధరణ పై అస్పష్టత

విశాలాంధ్ర -గంట్యాడ:గంట్యాడ మండలం లోగల వివిధ గ్రామాలకు చెందిన రైతులు పండిన ధాన్యాన్ని వాహనాల ద్వారా నిర్దేశిత రైస్ మిల్లులకు సరఫరా చేయుటకు గాను వాహనాలకు జిపిఎస్ తప్పకుండా ఉండాలి. పై విధానం ప్రకారం గత సంవత్సరం రైతులు సరఫరా వాహనాలకు నిర్దేశిత రుసుమును చెల్లించి వాహనాలతో ధాన్యం సరఫరా చేశారు నిబంధనల ప్రకారం గత సంవత్సరం జిపిఎస్ చేయించిన సరఫరా వాహనాలకు పునరుద్దరణ తప్ప రుసుము అవసరము లేదు ఈ సంవత్సరం కూడా తప్పకుండా రుసుమ కట్టవలనని లేనిచో అట్టి వాహనాలు ద్వారా సరఫరా చేయుటకు అనుమతించబడదని జిపిఎస్ సిబ్బంది చెప్పుచున్నారు.వాస్తవమునకుగతసంవత్సరం ధాన్యము సరఫరా చేసిన వాహనాలకు రుసుము చెల్లించబడినది. సదరు వాహనాలు మాత్రం జిపిఎస్ పునరుద్దరణ మాత్రమే చేసుకోవాలి ఎట్టి రుసుము చెల్లించవలసిన అవసరం లేదు. ఇందుకు భిన్నంగా జిపిఎస్ సిబ్బంది ఆన్లైన్లో ఆయా వాహనాల రవాణా పేర్లు లేవని మరలా1500 రూపాయలుకట్టి తీరాలనినిర్బంధించుచున్నారు స్పష్టత కొరకు మండల వ్యవసాయ అధికారి ఏవో శ్యామ్ కుమార్‌ను వాహన దారులు సంప్రదించగా జిపిఎస్ తో మాకు సంబంధం లేదని నిర్లక్ష్యపూరితమైన సమాధానాలు చెప్తున్నారని వాహనదారులు అంటున్నారు గత సంవత్సరం డబ్బులు కట్టి ధాన్యం సరఫరా చేసిన వాహనాల పునరుద్ధరణ చేయకుండా మరల డబ్బులు కట్టమనడం ఏమిటని లబోదిబోమంటు వాహనదారులుఇంటికివెనితిరిగారు.ఇందుని మిత్తంరైతులుఎవరిని సంప్రదించాలో అధికారుల వద్ద నుంచి సరైన స్పష్టత లేకపోవడంతో సంక్షోభానికి గురి అవుతున్నారు సంబంధిత జిల్లా శాఖ అధికారులు తగిన ఆదేశాలు నిబంధన ప్రాప్తి మేరకు వెంటనే ఆదేశాలు జారీచేసిఈసంక్లిష్టతనుతొలగించవలసిందిగా వాహనదారులు కోరుచున్నారు.

స్వదేశీ వస్తువులువాడండి-విదేశీ వస్తువులు మానండి

విశాలాంధ్ర -డెంకాడ: ప్రధానమంత్రి మోడీ పిలుపుమేరకు డెంకాడలో బిజెపి సీనియర్ నాయకుడు కర్రి కృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి స్వదేశీ వస్తువు వాడండి-విదేశీ వస్తువులు మానండి అనే నినాదంతో ఇంటింటి కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఇంటింటికి వెళ్లి స్వదేశీ వస్తువులు కొనటం వల్ల మనకు ఉపయోగాలు గురించి వివరిస్తూ అలాగే విదేశీ వస్తువులు వాడటం వల్ల జరుగు నష్టాలను ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు వెజర్ల మణి వర్మ బిజెపి సీనియర్ నాయకులు కరీ కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

జిల్లా స్కూల్ గేమ్స్ లో గురజాడ విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర- విజయనగరంఫోర్ట్: మంగళవారం జరిగిన స్కూల్ గేమ్స్ లో గురజాడ పాఠశాలకు చెందిన ముగ్గురు 9 వ తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం జరిగినది. చెస్ అండర్ 19 విభాగంలో కె. అనురాగ్ విశ్వాస్, క్రికెట్ అండర్ 17 విభాగంలో డి. భార్గవ్, స్విమ్మింగ్ అండర్ 14 విభాగంలో డి. లతీఫ్ కుమార్ నవంబర్ ఏడవ తారీఖు నుండి రాష్ట్రస్థాయి కి జరుగుతున్న స్కూల్ గేమ్స్ కు ఎంపిక అయినందుకు స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.వి.ఆర్ కృష్ణాజీ, పాఠశాల కరస్పాండెంట్ ఎమ్ .స్వరూప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్, వ్యాయామ ఉపాధ్యాయులు పి.సన్యాసి నాయుడు విద్యార్థులను అభినందించారు.

కనులపండువగా సహస్రదీపోత్సవం



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: కార్తీకపౌర్ణమి సందర్భంగా పట్టణంలోని తిరిదే ప్రాంగణంలో గలల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీస్వామివారికి ఆలయ అర్చకులు పాణంగిపల్లినరసింహాచార్యులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.రాత్రిచంద్రదోయంసమయానభక్తులుఆలయప్రాంగణమంతాసహస్రదీపాలువెలిగించారు.దామోదరునికీర్తించారు.

ఉపాధి హామీ పథకంలో కొత్త పనులను గుర్తించాలి

విశాలాంధ్ర -రామభద్రపురం: 2026 మరియు 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పథకంలో కొత్త పనులను గ్రామాలలో గుర్తించాలని జిల్లా ఉపాధి హామీ పథకం సంచాలకులు శారదా దేవి అన్నారు. బుధవారం మండలంలోని కొట్టక్కి, జన్నివలస నరసాపురం, గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రస్తుతం మండలంలో 3,000 మంది వరకు వేతనదారులకు పనులు చేసుకునేందుకు అవకాశం ఉందని అన్నారు. నేడు 440 మంది వేతన దారులు పనిచేయడం జరిగిందని తెలిపారు. అందరికీ పనులు కల్పించి వేతనాలు అందించడమే ఈ పథకం ఉద్దేశం అని అన్నారు. చానల్స్, బౌండరీ ట్రెంచ్ లు, ఫారం ఫాండ్స్ పనులను పరిశీలించడం జరిగిందని తెలిపారు. అలాగే కొలతలు తగ్గ పని చేస్తే రోజుకు ప్రతి ఒక్క వేతనదారుడుకు 307రు వేతనం లభిస్తుందని అన్నారు. ఈమె వెంట మండల పరిషత్తు డెవలప్మెంట్ అధికారి రత్నం ఏపీవో త్రినాధరావు, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లు సంఘం మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర- మెంటాడ : మండలంలో ఉపాధి హామీ పథక ఫీల్డ్ అసిస్టెంట్ల మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. మండల ఫీల్డ్ అసిస్టెంట్ సంఘ అధ్యక్షునిగా సువ్వాడ గౌరీ నాయుడు ఉపాధ్యక్షునిగా గొర్లె ఈశ్వరరావు, కోశాధికారిగా ఆర్లి రామారావు, కార్యవర్గ సభ్యులుగా లెంక పోలినాయుడు, రాజానలక్ష్మి ఏకగ్రీవంగా ఫీల్డ్ అసిస్టెంట్లు అంతా ఆమోదించి తీర్మానించడం అయినది. ఈ కార్యక్రమంలోమండల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి సైన్స్ డ్రామా పోటీలు

విశాలాంధ్ర- విజయనగరం టౌన్: స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల కస్పాలో బుధవారం జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 60 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ టెక్నాలజికల్ మ్యూజియం బెంగళూరు వారి ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొండపల్లి విద్యార్థులు ప్రదర్శించిన హైజిన్ ఫర్ ఆల్ ఎంపికైనదిద్వితీయ స్థానంలో ఏపీ మోడల్ స్కూల్, శికారుగంజి తృతీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామచంద్రపురం నిలిచాయి. విజేతలను జిల్లా విద్యాశాఖా దికారి యు మాణిక్యం నాయుడు అభినందించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ చూపాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, కస్పా, ప్రధానోపాధ్యాయురాలు విశాలాక్షి జిల్లా సైన్స్ అధికారి టి రాజేష్, రిసోర్స్ పర్సన్స్ గా కే సతీష్ కుమార్ ఏ భాను ప్రకాష్ పాల్గొన్నారు.

కాలువ పలకల పై అక్రమ కట్టడాలు..ఫుట్ పాత్ ఎక్కడ కడతారు ?

ఆక్రమణలకు అధికారుల అండదండలు ఉన్నాయని విమర్శలు



విశాలాంధ్ర-శృంగవరపుకోట: పట్టణంలోని విశాఖ రహదారిపై నీరు నిలువ ఉండకుండా ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి ఆర్.టి.సి. కాంప్లెక్స్ వరకూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పటిష్టంగా కాలువలు నిర్మించారు. వాటిపై కాంక్రీటు పలకలు కూడా వేసారు. అయితే ఈ కాంక్రీటు పలకల సామర్థ్యానికి మించి వీటిపైన నిర్మాణాలను ఎవరికి వారు యిష్టానుసారంగా చేపడుతున్నారు.దీనికి కొంత మంది అధికారుల అండదండలు ఉన్నాయని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు ఇనుముతో చేసిన మెట్లకు కాంక్రీటు దిమ్మలు ఏర్పాటుచేసుకుంటే మరికొందరు కాలువలను కూడా దాటి ఆర్.అండ్.బి. స్థలంలో శాశ్వత మెట్లను కాంక్రీటుతో రోడ్డు మీదకు నిర్మించారు. ఈ నిర్మాణాలు వలన ప్రధాన రహదారి విస్తీర్ణం తగ్గి, వాహనాలు కొన్ని నిమిషాల పాటు నిలిపేందుకు కూడా అవకాశం లేని పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే వ్యాపారస్తులు తమ సరుకులను రోడ్ పైన పేర్చడము, తోపుడు బళ్ళ వ్యాపారాలు, చుట్టుపక్కల ప్రైవేటు పాఠశాలల బస్సులు ఉదయం, సాయంత్రం వేళల్లో రహదారి పైన నిలపడముతో నడిచే వారికి కూడా దారి సురక్షితంగా లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరిగి మరణాలు సంభవిస్తున్నాయి. ఈ అక్రమ కట్టడాలు పక్కాగా నిర్మించబడుతున్నా అటు ఆర్.అండ్.బి. అధికారులు గానీ, ఇటు రెవెన్యూ, పంచాయితీ అధికారులు గానీ నిలువరించేందుకు రాకపోవడము విశేషం. మురుగునీటి కాలువలపై ఎటువంటి నిర్మాణాలు చేయకుండా నిరోధించడం ద్వారా ప్రజారోగ్యం మరియు పారిశుద్ధ్య ప్రమాణాలను కాపాడడం ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం, 1994లోని సెక్షన్ 100 యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఎటువంటి మెట్లను, నిర్మాణాలను లేదా భవనాన్ని మురుగు కాలువ పైన నిర్మించడం నిషేధం. సెక్షన్ 103 ప్రకారం గ్రామ పంచాయతీ ఆస్తికి నష్టం కలిగించినప్పుడు అధికారులు చర్యలు తీసుకోవచ్చు జరిమానా కూడా విధించవచ్చు. చట్టం ఇంత స్పష్టంగా అధికారాన్ని కట్టబెట్టినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకవడము ఆశ్చర్యం. ఎటువంటి ప్రలోభాలకూ, ఒత్తిడిలకు లొంగకుండా ప్రజా క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు అక్రమ కట్టడాలను తొలగించాలని లేకపోతే ఫుట్ పాత్ లు నిర్మించేందుకు స్థలం కరువవుతుందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు నిరోధక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఘనంగా ఆకాశ దీపం ప్రజ్వలన కార్యక్రమం

పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర -శృంగవరపుకోట:ఎస్ కోట మండలంలోని రాజీపేట వద్ద ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక క్షేత్రంమైన శంబలనగరిలో (గాయత్రి మాత ఆలయం,నాన్నగారి ఆశ్రమం) కార్తీక మాసం సందర్భంగా కార్తీక పౌర్ణమి వేడుకలు బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం 3గంటల ప్రాంతం నుంచే గాయత్రి హోమంతో పాటు పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.సాయంత్రం ఆరు గంటలకు 300కేజీల ఆవునెయ్యి, 300మీటర్ల దీపం వత్తు,తొమ్మిది కేజీల కర్పూరంతో అత్యంత అద్భుతంగా ఆకాశ దీపం ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.అనంతరం గాయత్రీ మాత మందిరంలో అమ్మవారిని దర్శించుకున్నారు.ఈకార్యక్రమాన్ని వీక్షించేందుకు ఎస్.కోట మండలంతో పాటు విజయనగరం,విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈకార్యక్రమంలో భాగంగా ముందుగా గాయత్రీ మాత మందిరంలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అదేవిధంగా శంబలనగరిలో 999కేజీలతో ఏర్పాటు చేసిన గ్రానైట్ శివలింగాన్ని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి,డీసీఎంఎస్ చైర్మన్ గొంపక్రిష్ణ,ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు,శంబలనగరికి సంభందించి ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలకు చెందిన నాన్నగారి శిష్యులు,పలువురు ప్రజా ప్రతినిధులు,అధికారులు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

వృద్ధులకు రగ్గులు పంపిణీ చేసిన డీసీఎంఎస్ చైర్మన్ గొంప క్రిష్ణ

విశాలాంధ్ర -శృంగవరపుకోట: కొట్టాం గ్రామంలో 100 మంది నిరుపేద వృద్ధులకు చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సుమారు 20,000 విలువైన రగ్గులను పంపిణీ చేసిన ఉమ్మడి విజయనగరం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గొంప క్రిష్ణ అనంతరం కొట్టాం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, వైద్యసదుపాయాలు, వసతులపై సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకన్నారు ప్రజల అవసరాలను గుర్తించి అవసరమైన సదుపాయాల కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీతం ఎన్. ఎస్. ఎస్.యూనిట్ ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలకు చెందిన ఎన్. ఎస్. ఎస్. యూనిట్ ప్రత్యేక శిబిరం కొండకరకం గ్రామంలోరెండవ రోజు కార్యక్రమంలో భాగంగా 50 మంది ఉత్సాహభరితమైన ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు స్థానిక పాఠశాలలు, దేవాలయాల ప్రాంగణాలను శుభ్రపరచడంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ బృందం దాదాపు 10 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించింది.గ్రామ పరిశుభ్రత , పర్యావరణ పరిశుభ్రతను కాపాడుకోవడానికి గణనీయంగా దోహదపడింది. అలాగే పరిసరాల పరిశుభ్రత పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా గ్రామీణ జనాభాలో పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం, దంత ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం ఈ శిబిరం లక్ష్యం. దాదాపు 300 మంది పాఠశాల విద్యార్థులకు, గ్రామస్తులకు ఉచిత దంత పరీక్షలు డాక్టర్ పల్లవి , డాక్టర్ శ్యామల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు నోటి సంరక్షణపై విలువైన సలహాలను, సకాలంలో రూట్ కెనాల్ చికిత్స చేయించుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్ - జేఎన్టీయూ -గురజాడ విజయనగరం నోడల్ ఆఫీసర్ ఎన్. సతీష్ కుమార్, సీతం కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.వి.ఎస్.రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు

విద్యార్థులకు ఇదో అద్భుత అవకాశం

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు సైన్స్ టూర్ లు జీవితంలో మరపురాని అనుభూతులుగా ఉంటాయని, సైన్స్ ఈవెంట్ లలో మంచి ప్రదర్శన చేసేవారికి ఢిల్లీ వంటి ప్రదేశాలుకు తీసుకెళ్లడం. అదీ విమానం లో తీసుకువెళ్లే అద్భుత అవకాశం ఉంటుందని డిఇఓ యు మాణిక్యం నాయుడు తెలిపారు. దీనికి సంబంధించి జిల్లా నుండి ఇద్దరు విద్యార్థులు పతివాడ భానుప్రసాద్ పదవ తరగతి,ఏపీ మోడల్ స్కూల్ అక్కివరం డెంకాడ మండలం తెర్లంగి సంజన తొమ్మిదో తరగతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం వియ్యం పేట విజయనగరం ఇద్దరు విద్యార్థులు నవంబర్ 6 నుండి 8 వరకు నాసా , ఇస్రో శాస్త్రవేత్తలతో కలుసుకోవడం సైన్ సెంటర్, సైన్స్ ప్లానిటోరియం విజిట్ చేయడం ఇండో రష్యన్ సెంటర్ ను చూడడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి అవకాశాలనువిద్యార్థులుఉపయోగించుకునేందుకు ప్రయత్నం చేయాలన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత ఫలితాలు సాధించాలన్నారు

ఉపాధి హామీ అధ్యక్షులుగా లవణ్‌కుమార్

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో ఉపాధి హామీ సిబ్బంది అందరు కలసి క్షేత్ర సహాయక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆమిటి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కరణం లవన్ కుమార్‌ను మండల ఉపాధి హామీ సిబ్బందికి అధ్య క్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అని ఒక ప్రకటనలో కరణం లవన్ కుమార్ తెలిపారు. అలాగే

ఆయన తెలిపిన వివరాలు మేరకు ప్రధాన కార్యదర్శి వావిలపల్లి తిరుపతి, ఉపాధ్యక్షులు గేదెల లక్ష్మణ రావు, కోశాధికారి నక్కా నీలవేణి, కార్యదర్శి మాద్రాపు ఆది నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.మనోహర్ నాయుడును తీర్మాణం చేశారని పేర్కొన్నారు.

తాటిపూడి రైతులకు పొంచి ఉన్న ముప్పు : ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర రూరల్ - శృంగవరపుకోట : ఎస్.కోట మండలం బొడ్డవర లో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటిపూడి జలాశయం కు గొర్రిపాటి బుచ్చి అప్పారావు పేరు పెట్టడం చాలా సంతోషం అలాగే, రైతాంగానికి వ్యవసాయనికి నీరు ఇవ్వాలన్న ఆయన ఆశయానికి తూట్లు పడే పరిస్థితులు అతి దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఆనాడు గోస్తని నదిపై ఆనకట్ట నిర్మించి ఈ ప్రాంతానికి రైతాంగానికి మేలు చేయాలని స్వర్గీయ గొర్రిపాటి బుచ్చి అప్పారావు తో పాటు ఈ ప్రాంతంలో ముఖ్య నాయకులు రైతులు కలిసి ఏర్పాటుచేసిన ఈ రిజర్వాయర్ సుమారు 15,200 ఎకరాలకి సాగునీరు అందిస్తుంది, అలాగే ఈ రిజర్వాయర్ నిర్మాణానికి ఆర్థిక సాయం చేసిన ఆనాటి విశాఖ మున్సిపాలిటీకి సాగునీరు ఇవ్వాలని ఒక అగ్రిమెంట్ ప్రాప్తికి సుమారు 20 సంవత్సరాలు పూర్తయిన తర్వాత ఈ రిజర్వాయర్ని పూర్తిగా వ్యవసాయానికి వాడాలని పెద్దలందరూ తీర్మానాలు చేసుకోవడం అందరికీ తెలిసినదే అన్నారు. అయినప్పటికీ మానవతా దృష్టితో విశాఖపట్నం జీవీఎంసీకి తాటిపూడి రైతులు తాగునీటికి ఇబ్బంది లేకుండా 11 ఎంజీడి నీటిని విశాఖ మున్సిపాలిటీకి ఇవ్వడానికి అంగీకరించిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. తదుపరి విజయనగరం కార్పొరేషన్ కి శృంగవరపుకోట నియోజకవర్గానికి అలాగే గంట్యాడలోని కొన్ని ప్రాంతాలకి తాటిపూడి నీరు దాహార్తిని తీరుస్తుంది అన్న విషయమును స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ రిజర్వాయర్ ఇక్కడ ఉండడం వలన శృంగవరపుకోట, జామి, గంట్యాడ, పద్మనాభం వంటి మండలాల్లో వ్యవసాయానికి నీరు అందిస్తుందంటే దానికి కారణం

తాడిపూడి రిజర్వాయర్ మాత్రమే అని అన్నారు. ఈ రిజర్వాయర్ లో నీరు ఉండడం వలన 30 నుంచి 40 అడుగులకే మనకి వ్యవసాయానికి నీరు అందుతుందని ఇటువంటి తాటిపూడి తల్లికి త్వరలోనే ముంపు ఉంది అని తెలియజేశారు. ఏదైతే 2006-07 లో జిందాల్ అల్యూమినియం పరిశ్రమ ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నారనే పరిస్థితిలో ఆ పరిశ్రమకు తాటిపూడి నీరు ఇవ్వకూడదని అప్పుడు పెద్దలందరూ కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా ఈ అల్యూమినియం కంపెనీకి విశాఖపట్నం జీవీఎంసీ ద్వారా ఏలేరు వాటర్ పైప్ లైన్ ద్వారా తెచ్చుకొని వినియోగించుటకు ఆనాడు కంపెనీ అంగీకరించి ఆ విషయాన్ని 08.06.2007 ది న పబ్లిక్ హీరింగ్ లో ఒప్పుకోవడం జరిగింది. తదుపరి 2023లో ఫిబ్రవరి 20వ తారీకున ఇచ్చిన జీవో నెంబర్ 14లో జిందాల్ %మీవీజు% ఇండస్ట్రీల పార్క్‌కి తాటిపూడి రిజర్వాయర్ నీటిని ఇస్తున్నట్టు ప్రభుత్వం జీవో ఇచ్చినప్పుడు, ఈ ప్రాంత పెద్దలందరూ కూడా ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పుడు ప్రభుత్వం తాటిపూడి నీరు ఇవ్వము కానీ కంపెనీకి కావాల్సిన నీటిని ప్రభుత్వం సమకూరుస్తుందని చెప్పడం అప్పట్లో కొంత అనుమానాలు వ్యక్తమయ్యాయి అని అన్నారు. మరి ఏదైతే మార్చి 5 2025 ది న జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి పర్యావరణ ప్రభావ మూల్యాంకన అధికార యొక్క 253వ సమావేశంలో ఈ కంపెనీ కట్టడానికి నీటిని తాటిపూడి రిజర్వాయర్ నుంచి ఇస్తామని అనుమతులు ఇవ్వడం చాలా దురదృష్టకరం అంటూ, ఈ విషయాన్ని ప్రభుత్వం అధికారులు ప్రజలకి రైతులకి తెలియనివ్వకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. ఈ ప్రాంత వాసిగా రైతన్నలతో ఉన్న సత్సంబంధాలు వలన ఆనాడు అల్యూమినియం కంపెనీ పెట్టినప్పుడు అయితే అవ్వనివ్వండి, జీవో నెంబర్ 14 2023లో ఇచ్చినప్పుడు అవ్వనివ్వండి, అలాగే ఈ మధ్యకాలంలో జరుగుతున్న ప్రభుత్వ డీఆర్సీ మీటింగ్లో కానివ్వండి, గౌరవ జిల్లా మంత్రి గారికి ,ఇన్చార్జి మంత్రి గారికి మరి 05.03.2025 ది న ఇచ్చిన పర్యావరణ అనుమతులు మీద ఒక క్లారిటీ ఇచ్చి నిర్ణయం తీసుకోపోతే భవిష్యత్తులో రైతాంగం పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఉందని, ఈ ప్రాంతం లో వ్యవసాయ భూములన్ని బీడు భూములుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేయడ మైనది అన్నారు. కావున రైతు సోదరులు అలాగే తాటిపూడి ఆయకట్టు సంఘ పెద్దలు దీనిపై దృష్టి సారించి మేలుకోకపోతే భవిష్యత్తులో రైతాంగానికి వ్యవసాయానికి తీవ్ర ముప్పు వాటిల్లే పరిస్థితి ఉంది అని తనకు తెలిసిన విషయాన్ని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ విషయం పట్ల రైతులతో, పెద్దలతో కలిసి నడవడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటానని తెలియజేసారు.

గజపతినగరంలో ప్రవాస్ యోజన కార్యక్రమం

విశాలాంధ్ర - గజపతినగరం : పార్టీ ఆదేశాల మేరకు గజపతినగరం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఎం భాస్కర్ రావు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఒక ప్రైవేట్ కన్వెన్షన్ హాల్లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని మరియు విజయనగరం పార్టీ ఆఫీస్ నుండి శ్రీనివాసరావు ఐటీ సెల్ ఇంచార్జ్ హాజరై వారు మాట్లాడుతూ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఇంటింటా స్వదేశీ వస్తువులను వినియోగించాలని కోరారు. అలాగే స్వదేశీ స్టిక్కర్లను గజపతినగరంలో షాపు షాపులకు వెళ్లి వాళ్లతో ప్రతిజ్ఞ చేయించి షాపులకు స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆరిశెట్టి ఏడుకొండలు, దేవుడు బాబు, కే. తౌడు, వి. సత్యనారాయణ, నల్లి ఆదినారాయణ, తవిటి నాయుడు, పి. గౌరీ, డి. ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగహన కార్యక్రమం

విశాలాంధ్ర - డెంకాడ : ఆరోగ్యం పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని లెండి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు లెండి కళాశాల జాతీయ సేవా పథకం వారం రోజుల ప్రత్యేక సేవా శిబిరం లో మూడో రోజైన నేడు దువ్వపేట గ్రామంలో సమాజ ఆరోగ్యం, స్వచ్ఛత మరియు సామాజిక స్పృహ పెంపొందించేందుకు వాలంటీర్లు గ్రామస్థులతో కలిసి అవగాహన కల్పించారు. వాలంటీర్లు స్వచ్ఛతాభియాన్ (శ్రమదాన్) లో పాల్గొని, పబ్లిక్ డ్రెయిన్‌లను శుభ్రం చేశారు, ప్లాస్టిక్ మరియు ఇతర అజీర్ణీయ వ్యర్థాలను సేకరించి వర్గీకరించారు. స్థానిక పాఠశాల మరియు కమ్యూనిటీ హాల్ చుట్టూ శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. మధ్యాహ్నం, గ్రామ కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఒక వీధి నాటకం ద్వారా వ్యక్తిగత పరిశుభ్రత, పబ్లిక్ సానిటేషన్, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నిరోధకత మరియు మెన్స్ట్రుయల్ హైజీన్ పై ప్రాథమిక అవగాహన ఇచ్చారు. తదనంతరం జొన్నాడ? ఉన్నత పాఠశాల, లోని విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రత పోషణపై అవగాహనను చేపట్టి చర్చలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఈ విషయాలపై అవగాహన పెంచుకుని, తమ సమాజంలో మార్పునికి తోడ్పడతామని ప్రమాణాలు చేశారు. కార్యక్రమాన్ని సంస్థ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డా.రవితేజ, స్ఫూర్తిదాయకంగా మార్గనిర్దేశం చేయగా అధ్యాపకులు డెక్కా సతీష్, అజీజ్ పాల్గొనగా స్టూడెంట్ వాలంటీర్లు యశ్వంత్, తనుశ్రీ, నవ్య, దినేష్, దీక్షిత, జనని, షాజిద్ కార్యక్రమ నిర్వహణను చూసుకున్నారు.

పరిశుభ్రతను పాటించాలని విద్యార్థులకు సూచనలు

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కె.జిబివి స్కూల్‌ను డాక్టర్ అజిత్ బాబు, సిబ్బంది ఆధ్వర్యంలో, బాలికలందరికీ పరీక్షించి, తనిఖీలు నిర్వహించారు. కేజీబీవీ స్కూల్ ప్రాంగణం లో తరగతి గదులను, వంటగది,

శానిటరీ స్నానపు గదుల నిర్వహణ ను పరిశీలించి తగు సూచనలును సిబ్బందికి తెలియపరి చారు. చిన్న చిన్న ఋ గ్మతలు ఉన్న బాలికలు అందరికి తనిఖీ చేసి మందులు పంపిణీ చేశారు. కౌమార కిశోర బాలికలు అందరికీ హెండ్ వాష్ పైన, వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కల్పించి, సీజనల్ వ్యాధులు రాకుండా కాచి చల్లార్చిన నీటిని త్రాగమని అవగాహన కల్పించి, స్కూల్ ప్రిన్సిపల్ సిబ్బందికి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్.ఓ.రామారావు, సూపర్ వైజర్స్, హెల్త్ అసిస్టెంట్ వర్మ, ఏఆన్ ఎం.కోటేశ్వరీ, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు సత్వరమే అందాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



విశాలాంధ్ర - పూసపాటిరేగ : ప్రజలకు ప్రభుత్వ సేవలను తక్షణమే అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి సూచించారు. బుధవారం ఆయన డెంకాడ, పూసపాటిరేగ మండలాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా డెంకాడ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా అందిస్తున్న సేవల పురోగతిని తహసీల్దార్ రాజారావును అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను ఆలస్యం చేయకుండా పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. నిర్ణీత కాలవ్యవధిలో సేవలు పూర్తి కావాలని సూచించారు. తరువాత పూసపాటిరేగ మండలంలో పర్యటించిన కలెక్టర్, ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, ఆన్‌లైన్ సేవల స్థితిపై వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తులు లేకుండా, నిర్ణీత సమయంలో సేవలు అందించాలంటూ డిప్యూటీ తహసీల్దార్ సంజీవ్‌కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు.

అంతర విశ్వ విద్యాలయాల జూడో పోటీలకు ఎంపికైన డాక్టర్ వరలక్ష్మి కళాశాల విద్యార్థి

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్ : మండలం లో డాక్టర్ వరలక్ష్మి వ్యాయామ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతన్న వంగపండు యమున అంతర కళాశాలల జూడో పోటీలలో పాల్గొని అంతర విశ్వవిద్యాలయాల జూడో పోటీలకు ఎంపికైనది. ఈ నెల 9వ తేదీ నుంచి 11 వ తేదీ వరకు మధ్యప్రదేశ్ లోని భూపాల్ లో జరుగుతున్నటువంటి అంతర విశ్వవిద్యాలయాల జూడో పోటీలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం తరుపున పాల్గొంటారు. ఈ విద్యార్థిని ని కళాశాల యజమాన్యం రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ వరలక్ష్మి కళాశాల ప్రిన్సిపాల్ భార్గవరామ్ అభినందించారు.

ఆహ్లాదం వెనుక పెను ప్రమాదం

జాగరం ఆనకట్టకు పొంచి ఉన్న ప్రమాదం

విశాలాంధ్ర - జామి : మండల కేంద్రమైన జామిలో పర్యాటకులకు ఎంతో ఆహ్లాదాన్ని ఇచ్చే వాటర్ ఫాల్స్‌గా పిలవబడే జామి ఆనకట్టకు పెనుప్రమాదం పొంచిఉంది. నీటిని నిల్వ చేసే ఆనకట్ట గతంలో కొద్దిగా శిధిల మయింది, కానీ ఇటీవల తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు ఆనకట్టకు వరద నీరు, అలాగే తాటిపూడి రిజర్వాయర్ నీరు అధికంగా తరలి వచ్చింది. దీంతో ఆనకట్ట నిర్మాణం కొద్దిగా పగిలిపోయింది. ఇదికాస్తా పూర్తిగా పడిపోయే దశలో ఉంది. అధికారులు ఈవిషయంలో వెంటనే శ్రద్ధ వహించకపోతే ప్రమాదం తప్పదని స్థానికులు అంటున్నారు.

మెడికల్ కాలేజీలను కార్పొరేట్లకు కట్టబెడితే మూల్యం చెల్లించుకోక తప్పదు

విశాలాంధ్ర - వేపాడ : ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి యోచనలో కూటమి ప్రభుత్వం నడుస్తుందని అందుకు తగ్గ మూల్యం త్వరలోనే చెల్లించుకోక తప్పదని మండల పార్టీ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు అన్నారు. మండలంలోని కుమ్మపల్లి, కృష్ణా రాయుడుపేట, నల్లబిల్లి,బల్లంకి, బాణాది, గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగన్నాథం ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటు పరంకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేవరకు ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని నేడు హామీలను మరిచి రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను సంస్థలను తాకట్టుపెట్టి యోచనలో నడవడంతో ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. అలాగే త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని అందుకు తగ్గ మూల్యం ప్రభుత్వంచెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మండల

సర్పంచ్ల సంఘం అధ్యక్షులు వెంకట్రావు, జెసిఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను,ఆయా గ్రామాల సర్పంచులు చెలుబోని బాల బాబు,నౌడు అరుణ శ్రీను, నాగిరెడ్డి సూర్య కళ మురళి,కర్రి యశోద, ఎంపీటీసీ ఈర్లే సన్యాసినాయుడు, ఎక్స్ సర్పంచ్ అలబోని పైడి బాబు, సీనియర్ నాయకులు గళ్ళరామచంద్రుడు, పైడము నాయుడు, ఆయా గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రెట్రోఫీట్టెడ్ మోటరైజ్డ్ వాహనములకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - విజయనగరం : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, దివ్యాంగుల స్వతంత్ర చాలనశీలత, ఆత్మనిర్భరత మరియు సామాజిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి లోకోమోటర్ దివ్యాంగులు కలిగిన అర్హులైన వ్యక్తులనుండి 100% సబ్సిడీతో రెట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనములు (మూడు చక్రముల వాహనములు) మంజూరు పథకం కింద ఆన్ లైన్ ధరఖాస్తులను ఆహ్వానిస్తోందని జిల్లా విభిన్న ప్రతిభవంతులు మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ సహాయ సంచాలకులు బి.ఆశయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం జి.ఓ.యం.యస్ నెం. 10, మహిళా, శిశు, విభిన్న ప్రతి భావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమము శాఖ, తేది. 22-03-2021 ప్రకారం అమలు చేయబడుతుందని తెలిపారు.

అర్హతలు ప్రమాణాలు తేది 25-11-2025 నాటికి అభ్యర్ధి వయస్సు 18 సంవత్సరములు దాటి 45 సంవత్సరముల లోపు ఉండాలని, ఒకటి లేదా రెండు కింద భాగాలు (లోయర్ లింబ్స్ ప్రభావితమై 70% లేదా అంతకంటే ఎక్కువ 2 ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయము రూ.3,00 లక్షలు మించరాదని, అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ కు చెందినవారై ఉండాలని, అనుకూల వాహనం నడపటానికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వ లేదా ప్రవేటు సంస్థల ద్వారా ఇంతకు ముందు ఏ మోటరైజ్డ్ వాహనాన్ని పొందకూడదు లేదా తన పేరుపై వాహనము ఉండకూడదని తెలిపారు. ఈ ప్రయోజనము జీవితములో ఒక్కసారి మాత్రమే పొందగలరని తెలిపారు. సహాయ ఉపకరణములతో నడవని వారు అర్హులు కారని తెలిపారు. అర్హులైన వర్గాలు ప్రవేట్ సంస్థల ద్వారా ధరఖాస్తు చేసుకొను తేదీకి, గ్రాడ్యుయేషన్ లేదా అంతకంటే పై స్థాయి కోర్సులు రెగ్యులర్ పద్దతిలో చదువుతున్న విద్యార్థులు స్వయం ఉపాధి, వ్యవసాయము అనుబంధ రంగాలు లేదా కనీసం ఒక సంవత్సరము అనుభవం ఉన్న జీతం/ వేతనము ఉద్యోగులు (కనీసం 10 వ తరగతి విద్యార్హతతో). అర్హులైన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ దివ్యాంగులు వృద్ధుల సహాయ సంస్థ అధికారక వెబ్ సైట్లో www.apdascac.ap.gov.in అన్లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో ధరఖాస్తులు పరిశీలించబడతాయని, ఈ కమిటీకి జాయింట్ కలక్టర్ అధ్యక్షత వహిస్తారని, వాహనాల మంజూరు బడ్జెట్ లభ్యతపై ఆధారపడిఉంటుందని తెలిపారు. దరఖాస్తుతో జత చేయవలసిన స్వీయ ధృవీకరణ పత్రములు : 1) దివ్యాంగుల ధృవపత్రం (/ జిల్లా వైద్య బోర్డ్) 2) ఆధార్ కార్డ్, 3) ఎస్. ఎస్. సి. (పదవ తరగతి) సర్టిఫికెట్ 4) కుల ధృవపత్రము 5) తాజా ఆదాయ ధృవపత్రం 6) బోనఫైడ్ సర్టిఫికెట్ (విద్యార్థుల కోసం) / ఉపాధి ధృవపత్రం (స్వయం ఉపాది లేదా ఉద్యోగుల కోసం) 7) పాస్ పోర్టు సైజ్ ఫోటో 8) ఇంతకు ముందు వాహనము పొందలేదని స్వీయ ప్రకటనడ ఆన్ లైన్ దరఖాస్తులు సమర్పించుటకు ఆఖరు తేది. 25-11-2025 అని తెలిపారు. వివరాలు, మార్గదర్శకాలు మరియు ఆన్ లైన్ ధరఖాస్తుల కోసం %www.apdas-cac.ap.gov.in సందర్శించగలరని తెలిపారు.

జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌లో ఉష్రశ్రీ ప్రతిభ

విశాలాంధ్ర - గరివిడి : విజయనగరం జిల్లా విజ్జీ స్టేడియంలో నవంబర్ 5న జరిగిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ కబడ్డీ పో టీల్లో కొండపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి. ఉషశ్రీ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఏడవ తరగతిలో చదువుతున్న ఉషశ్రీ అండర్-14 గర్ల్స్ విభాగంలో అద్భుత ప్రతిభ చూపి ఎంపిక కావడం పాఠశాలకి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం. డి.రాము, పి.ఇ.టి విజయలక్ష్మి ఉషశ్రీని అభినందించారు. విద్యార్థిని సాధన పట్ల సిబ్బంది ప్రశంసలు కురిపించారు. గ్రామస్థులు, సహ విద్యార్థులు ఆమె విజయంపై సంతోషం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు కోమటిపల్లి విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - బొబ్బిలి : జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలో భాగంగా నిన్న స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ జోగింపేటలో జరిగిన అండర్ 19, చదరంగం విభాగంలో జిల్లా మొదటి, నాల్గవ స్థానాల్లో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు కోమటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవిద్యార్థులు షేక్ ఇమ్రాన (9వ తరగతి), చోడి సంధ్య (8వ తరగతి) ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంబంగి రామమోహన రావు తెలియజేశారు. సదరు విద్యార్థులు ఎంపిక పట్ల పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ వెలమల

చిన్నా, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థులను, వ్యాయామ ఉపా ధ్యాయుని ఎం. రాజేశ్వరిని అభినందించారు. కార్యక్రమంలో చిన్న మాట్లాడుతూ ఈ నెల 7, 8, 9 తేదీలలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి చదరంగంలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ క్రీడలకు భీమసింగి విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - జామి : రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ క్రీడలకు మండలంలోని పాత భీమసింగి ఉన్నత పాఠశాల నుంచి పలు విభాగాలలో విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖర్ కుమార్ తెలిపారు. అండర్-14లో ఆల్తి ఉదయ్ మణికంఠ, ఆల్తి భవ్యశ్రీ, బొట్టా దివ్యలు ఎంపికకాగా, అండర్-17 విభాగంలో జలగడుగుల శిరీషా, అండర్-19లో పీతల భూమిక ఎంపికయ్యారని తెలిపారు. ఎంపకైన విద్యార్థులను గ్రామ సర్పంచ్ జొన్నాడ వెంకటలక్ష్మి, ఎంపిటీసీ దనియాల హైమావతి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయుడు బైరెడ్డి శ్రీను తదితరులు అభినందించారు.

దళిత సర్పంచ్‌నని నన్ను అడుగడుగునా అవమానిస్తున్నారు

అభివృద్ధి పనులకు ఇసుకను సైతం తీయనివ్వడంలేదు

జామి మేజర్ పంచాయతీ సర్పంచ్ చిప్పాడ లక్ష్మి ఆవేదన

విశాలాంధ్ర - జామి : దళిత మహిళ సర్పంచ్‌గా ఉండడం వారికి నచ్చడం లేదు. అడుగడుగునా గ్రామాభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నారు. చివరకు గ్రామంలోని ఎస్సీల కాలనీకి రహదారి వేయాలని నిర్ణయించుకుని గోస్తనీ నదిలోకి ఇసుక కోసం వెళితే ఇసుకను తాము ఆక్రమించుకున్నామని తీస్తే బాగోదని హెచ్చరిస్తున్నారు. ఇలా చేస్తే గ్రామంలో అభివృద్ధి పనులు ఎలా చేయగలను అని జామి మేజర్ పంచాయతీ సర్పంచ్ చిప్పాడ లక్ష్మి ఆవేదన వ్యక్తం చేసారు. బుధవారం ఆమె విలేఖరుల సమావేశం నిర్వహించారు. గ్రామంలోని కొంతమంది దళారులు, ఇసుక వ్యాపారులకు అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో రెల్లిపేటలో ఒక సిసిరోడ్, తమటపు వారి కళ్ళాలకు వెళ్ళు రహదారిలో ఒక సిసిరోడ్ నిర్మించాల్సి ఉండగా అందుకు అవసరమైన ఇసుక కోసం గోస్తనీనదిలోకి వెళ్ళామన్నారు. ఇసుక కోసం ముందుగా పోలీసులకు, రెవెన్యూకు, సమాచారమందించి పంచాయతీ ఇవో అనుమతి తీసుకుని వెళ్ళామని కానీ అక్కడ నదిలో కొందరు ఇసుక ను ఆక్రమించినట్లు చెబుతున్నారన్నారు. దీనిపై తాము గ్రామంలోని అభివృద్ధి పనులకు అని చెప్పినా వినకుండా వారి అనుకూలనేతలను పిలిపించుకుని మాపై దాడులు చేసే పరిస్థితికి వచ్చారన్నారు. దళిత మహిళా సర్పంచ్ కావడంతో వారంతా నన్ను తీవ్ర అవమానానికి గురి చేసారని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. ఎటువంటి అనుమతులు లేకుండా ధర్జాగా అమ్మకాలు చేసుకుంటున్న వారిపై కనీసం చర్యలు కూడా తీసుకోవడానికి పోలీసులు ముందుకు రావడం లేదని, ఫిర్యాదు చేసినా ఎస్ఐ కనీసం ఫోన్ ఎత్తడం లేదని వాపోయారు. ఇలా అయితే తాను గ్రామంలో అభివృద్ధి పనులను ఏవిదంగా చేస్తానని ప్రశ్నించారు. అసలు ఇసుకకు ఏవిదంగా అనుమతులు తీసుకోవాలో అధికారులే చెబితే ఈవిదంగా తీసుకుంటామని, వారిలా అమ్మకాలకు ఇసుకను తరలించేవారం కాదని తెలిపారు. జామిలో జరుగుతున్న సంఘటనపై జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలన చేసి అక్రమార్కులకు అండగా ఉంటున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.